తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం    సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
13 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

## పాలకవీడు మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** పాలకవీడు మండల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం పాలకవీడు మండలంలో పలు రోడ్డు పనులకు,సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.పాలకవీడు మండలం, మూసి ఒడ్డు సింగారంలో రూ.1.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుండి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురంలో రూ.3.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి, బెట్టే తండాలో రూ.3.50 కోట్లతో బెట్టెతండా నుండి శూన్యపహాడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా ఉండే పాలకవీడు మండలంలో రూ.400 కోట్లతో 10వేల ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయము లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్‌లు నిర్మించామని తెలిపారు. కష్టకాలంలో పాలకవీడు మండలం తనకు అండగా ఉందని కృతజ్ఞతగా మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాడని అన్నారు.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కె.నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు, పీఆర్ ఈఈ వెంకటయ్య, టిజీఎస్పీడిసిఎల్ డిఈ వెంకట కిష్టయ్య, తహసీల్దార్ కమలాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు

## కృషి చేయాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**సూర్యా పేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కోరారు.బుధవారం కలెక్టరేట్ లో బాలల పరిరక్షణ విభాగం,యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ, ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. బాల్యవివాహాల నిర్మూలనకు విస్తృత ప్రచారం చేసి జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లాగా మార్చేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు మిగతా 2లో

### ఉపాధి హామీలో ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్

## సస్పెన్షన్

- ఈకేవైసీ డేటా నమోదు లో నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లు
- తిమింగలాలను వదిలి పరకచాపలను పట్టిన జిల్లా అధికారులు
- ఉపాధి హామీలో జరిగిన అవినీతిపై చర్యలు ఏవి..




**మర్రిగూడ, నవంబర్ 12 (జనంసాక్షి)**

**ఉపాధి హామీ లో ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ ల సస్పెన్షన్,ఈకేవైసీ డేటా నమోదు లో నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లును జిల్లా అధికారులు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ..నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి? తిమింగలాలను వదిలి పరకచాపలను పట్టిన జిల్లా అధికారులు?ఉపాధి హామీలో జరిగిన అవినీతిపై ఇంతవరకు చర్యలు తీసుకోవడానికి కారణం ఏమిటి?**

మర్రిగూడ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లను మంగళవారం జిల్లా అధికారులు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాలలో జాబ్ కార్డులో ఉన్న ప్రతి వ్యక్తికి ఈకేవైసీ డేటా నమోదు చేయాలి అక్టోబర్ 23 వరకు 16 శాతం కంటే తక్కువగా నమోదు చేశారని ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లపై ఎంపీడీవో మునయ్య జిల్లా అధికారులకు రిపోర్ట్ చేయడంతో శివన్నగూడ పుష్పలత, రాంరెడ్డిపల్లి యాదగిరి చారి, అజిలాపురం సిద్దగోని నరసింహు ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఉపాధి హామీ పథకంలో తిమింగలాలను వదిలి పరకచాపలను పడుతున్నారని జిల్లా అధికారులపై విమర్శలు వస్తున్నాయి, ఉపాధి హామీ పథకంలో భారీ స్థాయిలో అవినీతి జరుగుతుందని అనేక ఆరోపణలు వచ్చిన ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్థం?ఓపెన్ ఫోరం లో అన్ని గ్రామాల ఉపాధి హామీ సిబ్బంది పై అవినీతి ఆరోపణలు వచ్చినా కనీసం వారిపై ఎంక్వయిరీ కూడా వెయ్యలేదు? ఈ అంతరం ఏమిటో అర్థం కానీ ప్రశ్న? ఈ కేవైసీ లో మర్రిగూడ మండలంలో అనేక గ్రామాల్లో కూడా తక్కువ శాతం నమోదైన వారిపై ఎంపీడీవో చర్యలకు సిఫార్సు చేయలేదని ఆరోపణలు వస్తున్నాయి?


### జనంసాక్షి ఎఫెక్ట్



## సౌజన్యకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేత

**మునగాల, నవంబర్ 12(జనంసాక్షి):** మండలం కేంద్రంలోని దళిత పేద కుటుంబానికి చెందిన లంజపల్లి నాగరాజు కల్పనల కుమార్తె సౌజన్య ఈ సంవత్సరం నీట్ పరీక్షలో ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపులో భాగంగా సిద్దిపేటలోని సురభి మెడికల్ ప్రైవేటు కాలేజీలో సీటు వచ్చిందనే విషయం విదితమే. ఫీజు కట్టడానికి ఆర్థికంగా కష్టమవుతుందని జనంసాక్షి దినపత్రికలో గత 6వ తేదీన ప్రచురితమైన వార్తను చూసి నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరు కోటయ్య కుమారుడు రవి కిరణ్ అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ, వారి 15 మంది స్నేహితులతో కలిసి లక్ష రూపాయల ఆర్థిక సాయం నందిగామ రామారావు కరుణల ద్వారా చెక్కుని బుధవారం అందజేశారు. ఈ చెక్కును తీసుకున్న అనంతరం సౌజన్య మాట్లాడుతూ... తనకు ఆర్థికంగా సాయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుగు ఉదయ్, లంజపల్లి ముత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు లంజపల్లి శ్రీను, నాగేశ్వరరావు, శివయ్య, సుమంత్, గుణశేఖర్, రాజులు పాల్గొన్నారు.

## ముంథా తుఫాన్ ప్రభావంతో వరి పంటకు తీవ్ర నష్టం



2

## ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించిన ఎమ్మెల్యే కోరం



2

# క్షయ వ్యాధి గ్రస్తుల గృహాలను సందర్శించిన జిల్లా అధికారి డాక్టర్ సుబ్బారావు

**కల్లూరు నవంబర్ 12 (జనం సాక్షి):** కల్లూరు మండలంలోని శాంతినగర్ ఏరియాలో క్షయ వ్యాధిగ్రస్తుల గృహాలను జిల్లా క్షయ నివారణ అధికారి డా.సుబ్బారావు స్థానిక వైద్య సిబ్బందితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధికి మందులు మధ్యలో ఆపిన వారికి వ్యాధి తీవ్రత గురించి వివరించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ, అందుతున్న సేవలు గురించి తెలుసుకుంటూ బలమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. డాక్టర్ నవ్య కాంత్ , వైద్య సిబ్బందితో , టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం జరుగుతున్న తీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు గ్రామాల్లో క్షయ వ్యాధిగ్రస్తులను ప్రతిరోజు సందర్శించి, వారికి మందులతో పాటు, మనోధైర్యాన్ని నమ్మకాన్ని కల్పించాలని సూచించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది ప్రతి 15 రోజులకు ఒకసారి క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని, పరిష్కరించాలని తెలిపారు., ప్రతి ఒక్కరికి క్షయ వ్యాధి లక్షణాలకొరకు స్క్రీనింగ్ చేసి, క్షయ నిర్ధారణ పరీక్షలకు పంపించాలని, తద్వారా ప్రతి పంచాయతీని క్షయ రహిత పంచాయతీగా కల్లూరు మండలాన్ని క్షయ రహిత మండలంగా తీర్చిదిద్దగలమని తెలియజేశారు. కల్లూరు మండలంలో ఎవరైనా ఎన్జీవోస్ దాతలు ఉంటే ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ సపోర్ట్ కిట్ లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య కాంత్, డా. అఖిల,సీనియర్ డాట్ ప్లస్ టిబిహెచ్ఐవి





సూపర్వైజర్ వై సురేష్, టి. బి నోడల్ ఆఫీసర్ గుండపనేని రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ అక్తర్ బేగం, ఫార్మసిస్ట్ అనూష, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా
# మార్చేందుకు కృషి చేయాలి
### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

కాకూడదని పేర్కొన్నారు.వారి ఎదుగుదలకు సహకరించాలని అన్నారు.ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన, సహకరించిన చట్ట ప్రకారం శిక్ష, జరిమానా తప్పదన్నారు.ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే 1098కి లేదా 100కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ అధికారి కె.నరసింహారావు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్, ఎయిడ్ సంస్థ బాధ్యులు వగ్గు సోమన్న , సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్స్ ఉపేంద్ర,ఎయిడ్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ అలేందర్, వెంకటేష్,ఉమెన్ హబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షుడిగా నకిరేకంటి నరేష్



**రామన్నపేట, నవంబర్ 12 (జనంసాక్షి):** బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడుగా నకిరేకంటి నరేష్ నియమితులయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిపిన నాయకుల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కత్తుల కాన్షీరామ్ ఆయనను నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ.. మండలంలో ఉన్న ప్రజా, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంతో బీఎస్పీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి, నల్గొండ జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి గూని రాజు, ఉపాధ్యక్షుడు పావురాల నరసింహ ఉన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి
### రొండి శ్రీనివాస్

**మాద్గులపల్లి నవంబర్ 12 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకుడు సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికులమండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూప్రమాదాలుపలుకారణాలతో గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది అనేకమంది మృతి చెందడం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని గ్రామపంచాయతీ వ్యవస్థ నుండి ఎవరూ ముందుకు రాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం మాత్రం అనేక పథకాలు పెట్టామని భుజాలు తడుముకుంటుందని ఆయన ఆరోపించారు. జీవితాంతం పని చేయించుకుంటూ నామమాత్రంగా వేతనమిస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు కనీసం దహన సంస్కా రాలు చేసేందుకు అవసరమైన సహకారం అందించే పరిస్థితిప్రజా ప్రభుత్వానికి, పంచాయతీ కార్యదర్శులకు, మండల పరిషత్ అభివృద్ధి అధికా రికి,లేదాఅనిఆయనప్రశ్నించారు.గ్రామపంచాయతీ పరిధిలో అన్ని పనులు చేయాలని కార్మికులతోవెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వంకార్మికులు మృతి చెందితే పైసా సహకారం అందించకపోవడం శోచనీయమన్నారు.మండలంలోమృతిచెందినగ్రామపంచాయతీకార్మికులకు ఇప్పటివరకుప్రభుత్వం, ఎంపీడీఓ , పంచాయతీ కార్యదర్శుల నుండి ఒక్క రూపాయి ఇచ్చిన పరిస్థితిలేదన్నారు .ఇప్పటికైన. మృతి చెందిన కార్మికులకు గ్రామపంచాయతీ నుండి పది లక్షలకు తగ్గకుండా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప గ్రామపంచాయతీయూనియన్ మండల అధ్యక్షులు కొండేటి నరసయ్య, కార్యదర్శి యాదమ్మ ,రాజశేఖర్ రెడ్డి, అంజయ్య,బొమ్మపాలెం వెంకటయ్య, వెంకన్న ,వెంకట్రాములు,వెంకటయ్య ,సునీత,గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లపై మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల ప్రోగ్రెస్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పటివరకు నిర్మాణాలు ప్రారంభించని ఇళ్లను వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణ దశలు,లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు, సాంకేతిక సమస్యలు వంటి పలు అంశాలపై చర్చించారు.లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుపై ఆధార్ అప్డేట్ లేకపోవటం వంటి పలు సమస్యలను లబ్దిదారులకు వివరించి వాటిని పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు. మరికొద్ది రోజుల్లో మరో 293 ఇండ్ల పట్టాలను త్వరలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని,నూతన సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ ఇళు ్ళ అర్హులైన ప్రతీ పేదవానికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశం అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మంజూరు అయిన నూతన ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోమల్లీశ్వరి, తహసిల్దార్ వీరభద్రం, మండల వ్యవసాయ అధికారిని నీరుడు అన్నపూర్ణ, ఏఈఓ లు, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు,ఎంపీ ఓ జక్కుల లక్ష్మిగణేష్ గాంధీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముంథా తుఫాన్ ప్రభావంతో
# వరి పంటకు తీవ్ర నష్టం
### నష్టపరహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలి
### చిర్ర సాంబమూర్తి యాదవ్

**వేములపల్లి నవంబర్ 12 (జనంసాక్షి)** వేములపల్లిగ్రామానికిచెందినరైతుచిర్రసాంబ మూర్తి యాదవ్ 9 ఎకరాలు కోలుకి చేస్తునాడు ముంథా తుఫాన్. ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పొలంలోని వరి పంటతీవ్రంగా దెబ్బ తిని పొలంలో మొక్కలు నేల వాలాయని ప్రభుత్వం నష్టపరిహారంఅందించిఆదుకోవాలని వేములపల్లి మండలవ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగాఆయనమీడియా తో మాట్లాడుతూజేజిఎల్ 27356, రథం విత్తనాలను త్రిపురారం మండలం కంపసాగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచితీసుకు రావడం జరిగిందన్నారు.సాగు చేసిన 9ఎకరాలు వర్షాల కారణంగా పాలు పోసుకునే , కోత దశకు దగ్గరగా వచ్చే సమయంలో పంట మొత్తం నేల మీద పడిపోవడం వలన, కంకులలో గింజలు రాలిపోవడం, నాణ్యత తగ్గడం, మరియు కోత పనులకు ఆటంకం వంటి తీవ్రనష్టం జరిగింద న్నారు .దీని వలన పంట పెట్టుబడి తోపాటు పెద్ద మొత్తంలోఆర్థికంగా నష్టపోయానని, వ్యవసాయ అధికారులు తక్షణమే పొలాన్ని సందర్శించి, పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాకు నష్టపరిహారం అందజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





# మహారాష్ట్ర యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం

**ఖమ్మం, (జనం సాక్షి):** గత నెల 12 వ తేదీన ఖమ్మం పట్టణం 2టౌన్ పరిధిలో ఒక 20 సంవత్సరాల మతి స్థిమితం లేని యువకుడు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటే 2టౌన్ పోలీసులు చేరదీసి అన్నం సేవా ఫౌండేషన్ కు అప్పగించారు. అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆ యువకుడికి వైద్యం చేయించగా కోలుకొని తన పేరు శివం పాటిల్ అని, తను మహారాష్ట్ర వాసిని అని ఊరి పేరు నింబోర్ ఖుర్ద్ అని, జల్గావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం అని తన కుటుంబ వివరాలు, ఫోన్ నెంబర్ తెలిపాడు. అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు ఖమ్మం వచ్చి ఆ యువకుడిని తీసుకెళ్ళడానికి ఆర్థిక స్థోమత లేనందున అన్నం ఫౌండేషన్ సభ్యులు అతనినీ తీసుకువెళ్లి తన బాబాయి సంతోష్ పాటిల్, కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. కనిపించకుండా పోయిన వ్యక్తిని తిరిగి చూసేసరికి వారి ఆనందానికి అవధులు లేవు.



# ఆయిల్ ఫామ్ పంటలతో రైతులకు మేలు

## పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సమకూరుస్తుందని ఆయిల్ ఫామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల పాటు వాటి నుండి ఆదాయం లభిస్తుందన్నారు. పామాయిల్ పంటలో అంతర పంటలుగా పెసర, మినుము, కంది వంటి పప్పు ధాన్యాలు, మంచిశనగ, వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, పత్తి, జనుము, సర్వే, మంచి గుమ్మడి, బూడిద గుమ్మడి, పుచ్చకాయ, కూరగాయలు తదితర పంటలను సాగు చేస్తున్నారన్నారు. పామాయిల్ లో అంతర పంటలుగా పెసర, మినుము, వేరుశనగ వంటి పంటలను సాగు చేయడం ద్వారా వీటి నుండి స్వతహాగా నత్రజని సమృద్ధిగా పామ్ ఆయిల్ మొక్కలకు అందుతుందన్నారు. తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రవి నాయక్, మండల వ్యవసాయ అధికారి జానకిరాములు, ఏఈఓలు



సురేష్, మల్లేష్, మాధురి, సెక్రటరీ పల్లా తిరుపతిరెడ్డి, పతాంజలి కంపెనీ ప్రతినిధి వంశీ, డైరెక్టర్లు అమర్ సింగ్, గ్యార శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### -బారి అశోక్ కుమార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): గత కొద్ది సంవత్సరాలుగా పేరుకుపోయిన కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బారి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో విద్యార్థులు, నిరుద్యోగులదే కీలకపాత్ర అని ముఖ్యమంత్రి ప్రకటించి ఇప్పుడు వారినే విస్మరించడం సరికాదన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకంగా మారుతున్నాయని వాపోయారు. వెంటనే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం విద్యార్థి సంఘ నాయకులు కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు తగుళ్ళ జనార్ధన్, పోలోజు మహేష్, టీఎస్పీ జిల్లా ఇంఛార్జి మడ్డిపల్లి సాయి, రాజబోయిన సుమన్,నారబోయిన లోకేష్ ,రత్నావత్ సాయి, గాయం రఘు, తండు వేణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## హెడ్ పోస్ట్ఆఫీస్ లోని ఏటిఎం సదుపాయంను

# సద్వినియోగం చేసుకోవాలి

### పి. ఓ. బాణావత్ ప్రతాప్ నాయక్

**మిర్యాలగూడ, నవంబర్ 12,( జనంసాక్షి)** మిర్యాలగూడ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు ఏటిఎం సదుపాయం ఉన్నదని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్ మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్ కోరారు. బుధవారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలేకర్లతో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు,వివిధ బ్యాంకుల ఖాతదారులు ఏటిఎంను సద్వినియోగం చేసుకోవచ్చునిసూచించారు. ఇతర బ్యాంకుల ఏటిఎం ఏ విధంగా ఉపయోగపడుతుందో పోస్ట్ ఆఫీస్ ఏటిఎం కూడా అదేవిదంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఏటిఎం కార్డు ను బట్టి రోజుకు రూ. 20,000 నుండి రూ. 40,000 వరకు డబ్బులు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

## ఆడపిల్లను కాపాడుదాం- ఆడపిల్లను చదివిద్దాం

**- మహిళలకు అవగాహన కల్పించిన మహిళా శిశు సంక్షేమ శాఖ**

పి.ఏ.పల్లి/గుడిపల్లి,నవంబర్ 12(జనంసాక్షి) మహిళ శిశు సంక్షేమ ఆధ్వర్యంలో బుధవారం గుడిపల్లి మండల కేంద్రంలో ఆడపిల్లను కాపాడుదాం – ఆడపిల్లను చదివిద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఖతిజా మాట్లాడుతూ గ్రామాలలో ఆడపిల్లలను రక్షించి,విద్యను అందించాలని ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని, గ్రామాలలో భ్రూణ హత్యలు జరగకుండా చూడాలని,గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. మగ పిల్లలతో పాటు ఆడపిల్లలను సమానంగా పెంచే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. లింగ వివక్షకు తావు లేకుండా లింగ నిష్పత్తిని పెంచాలన్నారు. మహిళ సాధికారత పెంపొందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తారకమ్మ,అంగనవాడి



# ఘనంగా శ్రీ సత్యసాయి జన్మదిన వేడుకలు

**కొండమల్లేపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** శ్రీ సత్యసాయి 100వ జన్మదిన వేడుకలను పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి ఆధ్యాత్మిక సేవ ఆశ్రమం ధర్మక్షేత్రంలో శ్రీ సత్య సాయి 100వ జన్మదిన వేడుకను ఆశ్రమ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాయత్రి పరివార్ వారిచే సాయి గాయత్రీ మహాయజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సత్యసాయి మహిమలను, గొప్పతనాన్ని, సేవా గుణాన్ని మననం చేసుకుంటూ వారి సేవలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని ఏర్పరచుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు ట్రస్టులో వేద పాఠశాలను నిర్వహిస్తూ పేద విద్యార్థులకు వేదాన్ని నేర్పించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం వచ్చినటువంటి శ్రీ సత్య సాయి భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ, అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సముద్రాల జ్ఞానేశ్వర్, సముద్రాల ధనయ్య, మురళి, రాచమల్ల నరసింహ, బ్రహ్మానంద రెడ్డి, వింజమూరు చంద్రమౌళి, ఏరుకొండ రాము, నూతనగంటి జగన్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, శ్రీ లక్ష్మీ మహారాజ్ వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్

**భువనగిరి,నవంబర్ 12(జనంసాక్షి)** భువనగిరి పట్టణ పరిధిలో గల రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం బి ఫార్మసీ విద్యార్థులకు




ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ సోమచంద్ మాట్లాడుతూ ఫార్మసీరంగం భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకమైన పాత్ర పోషిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సేవా రంగంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా అడుగు పెట్టిన ఫార్మసీ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా చదువు లో రాణించాలని మరియు తల్లిదండ్రులు పిల్లలకు తమ అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, హెచ్ ఓ డి రాజీవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీత , ఇస్మాయిల్, పారిజాత, ప్రియాంక , అమర్నాథ్, నాగరాజు, అనిత, హైమద్, మహేష్, బాలరాజు, శ్వేత, కృష్ణ, రవీందర్ శ్రీలత, ఉమా, శైలజ. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పోస్ట్ఆఫీస్ లో ఏటిఎం సదుపాయం

### పోస్ట్ మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్

**వేములపల్లి నవంబర్ 12 (జనంసాక్షి):** మిర్యాలగూడ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఏటిఎం సదుపాయం కల్పించడం జరిగిందని పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు, వివిధ బ్యాంకు ల ఖాతదారులు ఏటిఎంను సద్వినియోగం



చేసుకోవచ్చని సూచించారు. ఇతర బ్యాంకుల ఏటిఎం ఏ విధంగా ఉపయోగ పడుతుందో పోస్ట్ ఆఫీస్ ఏటిఎం అదే విదంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఏటిఎం కార్డును బట్టి రోజుకు రూ. 20,000 నుండి రూ. 40,000 వరకు డబ్బులు తీసుకోవచ్చని . ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోలని ఆయన కోరారు.

## రబీ సీజన్ కు యూరియా కొరత లేకుండా చూస్తాం

### రమేష్ బాబు, ఏ డి ఏ

**తుంగతుర్తి నవంబర్ 12 (జనం సాక్షి)** వచ్చే రబీ సీజన్ నాటికి రైతులకు యూరియా కొరత లేకుండా చేస్తామని



తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు, బుధవారం మండల కేంద్రంలో పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు, ప్రస్తుతం 100 నుండి 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని అన్నారు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని యూరియా కొరత లేకుండా చేస్తామని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు, ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్సును పరిశీలించారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్లో నమోదు చేశారు. ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు.రైతులు ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆయన దుకాణ యజమానులకు స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ నిర్వాహకులు అక్రమాలు చేసిన కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గిరిజన సంక్షేమశాఖలోని పండిట్స్,పిఈటి పోస్టు లను అప్గ్రేడ్ చేయాలి

- సిఆర్టిలను,డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్




**టేకులపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, సిఆర్టి లను, డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలని టి పి టి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అధ్యక్షులు గుగులోతు హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాని కై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్లెక్సీ,కరపత్రాలు, ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ యాజమాన్యంలో కూడా పండిట్, పీఈటి పోస్టులు లేవని,అన్ని యాజమాన్యాలలోని పండిట్స్,పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని,కేవలం గిరిజన సంక్షేమశాఖ లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో మాత్రమే పండిట్,పిఈటి పోస్టులు కొనసాగుతున్నాయని,వెంటనే వాటిని అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని,గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్టిలు వెట్టిచాకిరికి గురవుతూ వారి జీవితాన్ని గిరిజన సంక్షేమ శాఖకు అంకితం చేసి పనిచేస్తున్నారని,వారి సర్వీస్ ను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,30 సంవత్సరాలుగా డైలీ వేజెస్ వర్కర్లు చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి వేతనాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని, అటువంటి ప్రయత్నాలను విరమించుకొని వారి సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,విద్యాశాఖలో మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పాటర్న్ ప్రకారం రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి పదవ తరగతి వరకు ఉన్నతీకరించాలని అన్ని ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా,సెక్షన్ల ఆధారంగా పోస్టులను మంజూరు చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని,317 జీవో అప్పీల్స్ అన్నింటిని పరిశీలించి,పరిష్కరించి వారికి న్యాయం చేయాలని,గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు కామన్ సర్వీస్ రూల్స్ ను రూపొందించి గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యుఓ, ఏటిడిఓ,డిటిడిఓ,డిడిలుగా ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని,అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన,పర్యవేక్షణ, అకాడమిక్ విధానం అమలు చేయాలని,గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలకు, ఆశ్రమ ఉన్నత పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను మంజూరు చేయాలని,జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల వలె అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని,సిఆర్టిలకు,డైలీ వేజెస్ వర్కర్లకు ప్రతినెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని,డైట్ బిల్లులు ఏ నెలకానెల విడుదల చేయాలని గురుకులాల మాదిరిగానే తక్షణ అవసరాలకు ఖర్చు చేసుకొనుటకు కొంత రివాల్వింగ్ ఫండ్ ను ప్రధానో పాధ్యాయులకు ఇవ్వాలని,నాన్ బోర్డర్స్ విద్యార్థు లకు యూనిఫామ్స్,నోట్ పుస్తకాలు ఇవ్వాలని,అన్ని ఆశ్రమ పాఠశాలలకు వర్క్ లోడ్ ప్రకారం క్లాస్ ఫోర్త్ ఉద్యోగాలను మంజూరు చేయాలని,ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య ప్రధానోపాధ్యాయులు డి.జగన్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు టి.రామారావు, బుగ్గ వెంకటేశ్వర్లు, బి.వాల్యా, ఏ.కిషన్, ఎం.శ్రీనివాస్.జి.నందా,బి.కస్నా నాయక్, బి.వీరన్న,ఎం.రాంబాబు, కె. రమేష్, డి.శ్రీవాణి,జి.బిచ్యా,కృష్ణ గోపాల్ వర్కర్లు సరిత, సమ్మక్క,ద్వాలి,సీత,ముత్తమ్మ పాల్గొన్నారు.



## ఈనెల 14న ధర్వేశిపురం ఆలయం వద్ద
# బహిరంగ వేలం పాటలు

కనగల్, నవంబర్ 12 (జనంసాక్షి)

మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద 2025-26 సంవత్సరం కాలం పాటు దుకాణములు అమ్ముకొనుటకుగాను ఈనెల 14న ( శుక్రవారం) టెండర్ కం బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి లు తెలిపారు. 1.1.26 నుండి 31.12.26 వరకు దుకాణములటెండర్లకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తూ కొబ్బరికాయలు అమ్ముకొనుటకు డిపాజిట్ 10 లక్షలు, సీల్డ్ టెండర్ షెడ్యూల్ 2 వేలు, లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు డిపాజిట్ 2 లక్షలు సీల్డ్ టెండర్ షెడ్యూల్ 1 వేయి, పూలు, పండ్లు అమ్ముకొనుటకు డిపాజిట్3 లక్షలు, సీల్డ్ టెండర్ షెడ్యూల్ 1 వేయి, గాజులు అమ్ముకొనుటకు డిపాజిట్ 1 లక్ష, ఫీల్డ్ టెండర్ షెడ్యూల్ 1 వేయి, దేవస్థానం వద్ద ఫంక్షన్ హాల్ కిరాయి కి డిపాజిట్ 50 వేలు, సీల్డ్ టెండర్ షెడ్యూల్ 5 వందలు, దేవస్థానం వద్ద ఫోటోలు తీయుట డిపాజిట్ 20 వేలు, సీలు టెండర్ షెడ్యూల్ 5 వందలు, లను కార్యనిర్వాహణాధికారి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ధర్వేశిపురం పేరున ఏదేని జాతీయ బ్యాంకులలో చెల్లుబాటు అయ్యేవిధంగా డీడీలను తీయాలని తెలిపారు. టెండర్ కం బహిరంగ వేలం పాటల లో పాలు గురువారు కమిషనర్ దేవదాయ, ధర్మదాయ శాఖ వారు పొందుపరిచిన వేలం పాట షరతులనుపాటించి పాల్గొనాలని పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్, నవంబర్ 12(జనం సాక్షి)** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య బుధవారం నలుగురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కళ్యాణ లక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మీరాబాయి, ఏఎంసీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షుల సుర్వి నరసింహ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వినతి



**చౌటుప్పల్, నవంబర్ 12(జనంసాక్షి)** బాల్య వివాహాల నివారణపై సాంస్కృతిక సంస్థ ఫర్ ప్రోగ్రెసవ్ ఎడ్యుకేషన్ స్కోప్ సంస్థ నవంబర్ 1 నుండి గణతంత్ర దినోత్సవం జనవరి 26, 2026 వరకు విస్తృత ప్రచారం నిర్వహించేందుకు జిల్లా పాలన మద్దతు కోసం యాదాద్రి, సంగారెడ్డి, జనగామ జిల్లాల కలెక్టర్లు , మెజిస్ట్రేట్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కోప్ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ భారత ప్రభుత్వ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా" ఉద్యమానికి త్వరలో సంవత్సరం పూర్తి అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో మూడు జిల్లాలలో ఉద్యమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడానికి జిల్లా పాలన నేతృత్వంలో ప్రత్యేకంగా ప్రచారం అవసరమని తెలిపారు. కొన్ని ప్రాం తా ఓలలో బాల్య వివాహాలు కొనసాగుతున్నందున ఈ ప్రత్యేక ప్రచారం ద్వారా జిల్లాలను పూర్తిగా బాల్య వివాహాల నుండి విముక్తి చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.. ఈ నెట్వర్క్ దేశవ్యాప్తంగా 450కి పైగా జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందన్నారు. గత రెండేళ్లలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్వర్క్, ప్రభుత్వం, పోలీస్ పరిపాలన సహకారంతో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల బాల్య వివాహాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. బాల్య వివాహాల నిర్వహణలో పాల్గొని పూజారులు, మౌలాలీలు, పాస్టర్లు, మ్యూజిక్ బ్యాండ్లు, ఫంక్షన్ హాల్ యజమానులు, క్యాటరింగ్ సేవలు అందించే వారు చట్టపరంగా బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ మేరకు సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు. గత ఏడాదిలో బాల్య వివా హాలు జరగని గ్రామ పంచాయతీలను "బాల్య వివాహరహిత పంచాయి తీలుగా" ప్రకటించాలని కోరారు. బాల్య వివాహాలకు సహకరించే ఎవరినైనా కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది నుండి ప్రభుత్వ పరిపాలన, పోలీసు విభాగాలు సహకారాన్ని అభినందిస్తూ చౌటుప్పల్ మండలం ఏ టు జె ప్రాజెక్ట్ మండల కోఆర్డినేటర్ బి. నరసింహ రాజు ఈ 100 రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికి సంబంధిత కళాశాలల నిర్వాహకులు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఫలితాల మెరుగుకు కృషి చేయాలని డీఐఈఓ దస్రూ నాయక్ తెలిపారు. బుధవారం ఆయన కొండమల్లేపల్లి, దేవరకొండలో గల పలు కళాశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఆయన వెంట సతీష్, శ్రీక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, ఏఓ యర్రమాద గోవర్ధన్ రెడ్డి తదితరులున్నారు.

జనంసాక్షి కొండమల్లేపల్లి

# గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 14 నుండి 20 వరకు వారోత్సవాలు జరుగుతాయన్నారు. 14న భారతదేశపు మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, 15న పుస్తకాల ప్రదర్శన, రీడింగ్ అవర్, 16న గ్రంథాలయ అవగాహన కార్యక్రమం, 17న ధ్యానం, వ్యక్తిత్వ వికాస, సైబర్ నేరాల నివారణ కార్యక్రమం, 18న చిత్రలేఖన పోటీలు, నా గ్రంథాలయం - నాకు ప్రోత్సాహం, 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు, ముగ్గుల పోటీలు, ఆటలు, 20న అక్షరాస్యత దినోత్సవం, వారోత్సవాల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతి ప్రధానం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వారోత్సవాలకు విద్యార్థులు,యువత,పట్టణ ప్రముఖులు,పాఠకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బి.బాలమ్మ, వడ్డె శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై టిపిటిఎఫ్ నిరసనలు




**బూర్గంపహాడ్ నవంబర్ 12 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికీ టీపీటీఎఫ్ నిరంతర పోరాటంలో భాగంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మూడు దశల పోరాట ఉద్యమానికి సిద్ధమైన నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మొదటి దశ పోరాటంలో భాగంగా బుధవారం ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల ఆవరణలో తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యారంగ అభిమానులు ఉద్యమంలో అధిక సంఖ్యలో కదిలిరావాలని, సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ నిర్వహించే పోరాటాలను విజయ వంతం చేయాలని కోరారు. మూడు దశల ఉద్యమంలో భాగంగా మొదటి దశలో పాఠశాల స్థాయిలో 12, 13 తారీకులలో నిరసనలు, రెండవ దశలో 24వ తేదీన జిల్లా కేంద్రాల్లో ఐటీడీఏ కార్యాలయం, కలెక్టరేట్ వద్ద నిరసనలు, మూడో దశలో డిసెంబర్ 12వ తేదీన కమిషనర్ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేయు నన్నట్లు పేర్కొన్నారు. గిరిజన పిల్లలందరికి నాణ్యమైన, సమానమైన విద్యను అందించడంలో వైఫల్యం చెందారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిష్కారం అవుతాయని భావించామని, అందుకు భిన్నముగా గత పాలకుల పాలనా కాలంలో గిరిజన సంక్షేమ విద్యారంగం, ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైందని, సమస్యలను ప్రస్తుత పాటకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తమ న్యాయమైన పదహారు డిమాండ్లు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ టిపిటిఎఫ్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి ప్రసాద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఎం రవి, బి తారాచంద్, సి ఆర్ టి నాయకుడు జి వెంకటేశ్వర్లు, వి ధర్మరాజు, దినసరి వేతన కార్మిక నాయకుడు కే శ్రీరాములు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళ హక్కుల రక్షణకు

# చిత్తశుద్ధి లేదు

### అమలుకు కాని పాలకుల హామీలు - ఐద్వా

**కారేపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి) :**
మహిళల హక్కులు, రిజర్వేషన్ల పై వామపక్షాలు మినహా పాలక ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతిలు విమర్శిం చారు. ఈనెల 25 నుండి 28వ తేది వరకు హైదరాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభల జయప్రదం చేయాలని కోరు తూ బుధవారం కారేపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా మాణిక్యారంలో మాజీ సర్పంచ్ కరపటి సీతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వానాయకురాళ్లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన తర్వాత మహిళలపై అణచివేత ధ్రోరణి పెరిగిందన్నారు. దాడులకు పాల్పడిన దుండగులకు పాలకులే రక్షణ కల్పిస్తున్నారన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళల అశ్లీల చిత్రీకరణ నిరోధం, మహిళ భద్రతకు కఠినమైన చట్టాలు తేవాలన్నారు. సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని దానికి మహిళలు చైతన్య వంతులుగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి జరుగుతున్నఐద్వా జాతీయ మహాసభలకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి టీచరు, మరియం దావలె, కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు సుధాసుందరరామన్ వంటి జాతీయ నాయకులు హాజరవుతారన్నారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాయం వరలక్ష్మి, కరపటి శాంతమ్మ, చల్ల మల్లమ్మ, ఈసాల కళావతి, స్వరూప జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ సెక్షన్ లో

# విద్యుత్ సఖా రైతు పొలం బాట





**టేకులపల్లి, నవంబర్ 12(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి సబ్ స్టేషన్ ఏఈఈ బుజ్జి కన్నయ్య ఆధ్వర్యంలో సెక్షన్ లోని సిబ్బంది కలిసి రావులపాడు గ్రామంలోని ఏజీయల్ ఫీల్డ్స్‌లో లివిద్యుత్ సఖా రైతు పోలం బాటలికార్యక్రమాన్ని బుధవారం ముమ్మరంగా చేపట్టారు. అందులో భాగంగా రైతులతో వారి విద్యుత్ సమస్యల గురించి తెలుసుకొని అవగాహన కల్పించారు.

1) వ్యవసాయ భూమిలో విద్యుత్ మోటార్లు కలిగిన భూములు, ఇంటి ప్రాంగణంలో విద్యుత్ భద్రతా చర్యలు వివరించారు.

2)బోర్ బావులకు ఎల్ టి కెపాసిటర్ల ప్రాముఖ్యత, ఆటో స్టార్టర్ల తొలగింపు,

3)అనధికార ఏజీయల్ సేవలను క్రమబద్ధీకరించడం ఎన్పీడీసీఎల్ ద్వారా డి టి ఆర్ ల మెరుగుదల గురించి తెలిపారు.

4) ఏజీయల్ సైట్‌లలో మోటార్ల మరమ్మతులు,విద్యుత్ ప్రమాదాలు జరుగుతు న్నందున దయచేసి ఎలా నివారించుకోవాలో అవగాహన కల్పించారు.తడి చేతులతో స్టార్టర్లను ఆపరేట్ చేయవద్దని,6)టోల్ ఫ్రీ నంబర్ 1912 దాని ఉపయోగాలు గురించి వివరించారు.

వ్యవసాయ బోరు బావులు కలిగిన రైతులు పొలం, ఇంటి వద్ద అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో జానయ్య

**పెన్ పహాడ్ నవంబర్ 12 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని ధర్మాపురం మేఘ్యా తండా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటి పనులను ఎంపీడీవో ఏ. జానయ్య బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేద కుటుంబాల కోసం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన ఇంటి నిర్మాణాలు త్వరిగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు అందుతున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్,పంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,తదితరులు, పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**పెనుబల్లి, నవంబర్ 12(జనంసాక్షి)**
రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయమై ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండలం లో బుదవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాలప్రకారం మండల పరిది లోని బయన్నగూడెం గ్రామానికి చెందిన ఉయ్యూరు చంద్ర శ్రీనివాస రావు మంగళ వారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై అదే గ్రామంలో రోడ్డు పై వెళుతుండగా అదే సమయంలో తుమ్మల పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనం పై అతి వేగంతో వస్తూ వెనుకనుండి ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు తలకి బలమైన గాయమై వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు అకర్షితులై ఆగం కావద్దు

### కారేపల్లి కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన




**కారేపల్లి, నవంబర్12 జనంసాక్షి) :**
యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులై జీవితాలను ఆగం చేసుకో వద్దని కారేపల్లి ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి సూచించారు. బుధవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరోపై విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసదస్సులో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తాయన్నారు. విద్యార్థులు సమాజ మార్పుకు కారకులు కావాలి తప్ప బాధితులుగా మారవద్దన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్లు సుధారాణి, శేషప్రసాద్, శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యువత చేతిలో దేశ ప్రగతి

### కారేపల్లిలో డీవైఎఫ్ఐ నూతన జండా దిమ్మె ఆవిష్కరణ

కారేపల్లి, నవంబర్129జనంసాక్షి) : దేశ ప్రగతి యువశక్తి చేతిలో ఉందని దానిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని డీవైఎఫ్ష జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.నాగులుపాష అన్నారు. డీవైఎఫ్ఐ 46వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి సినిమా హాల్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన డీవైఎఫ్ఐ జెండా దిమ్మెను డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ అవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగులుపాషా మాట్లాడుతూ డివైఎఫ్ఐయువత విద్యా, ఉపాధి కోసం చేగువేరా, భగత్ సింగ్ స్పూర్తితో పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు , రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి లక్ష ఉద్యోగాల పేరుతో అది కారంలోకి వచ్చి యువతను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఉన్నత చదువు చదివినా ఉద్యోగాలు లేక యువత తమ స్థాయికి తగిన ఉద్యోగం దొరకక సంఘవిద్రోహ శక్తులుగామారుతున్నారని, మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాడుతుందని, యువత అందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్, జిల్లా నాయకులు కొర్లపాటి రాజేష్, మిట్టగనుపుల సాంబ, గజ్జల సంపత్, ఆదేర్ల నాగరాజు, ఎస్‌కె.సలీం, వాడపల్లి ఉపేందర్, కాకాటి పఅద్వి, కాకాటి సాయి, హరి నాయక్, అహ్మద్ పాష, శ్రీధర్, ఎస్ నరేష్, రావుల వెంకటేష్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

- విద్యతోపాటు సమాజ సేవ అభినవ్ హై స్కూల్ ప్రత్యేకత
- అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు
- అలరించిన కూతురు కృష్ణమూర్తి మిమిక్రీ




**ఖమ్మం, (జనంసాక్షి) :**
విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని పంపింగ్ వెల్ రోడ్ లోని అభినవ్ హై స్కూల్ స్కూల్లో జరిగిన ఆహార ధాన్యాలు వితరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన విద్యార్థులో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అభినవ్ స్కూల్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, విద్యతోపాటు సమాజ సేవ పట్ల విద్యార్థులను చైతన్యం చేసే విధంగా వీరి బోధన సాగుతుందన్నారు. గతంలో ఈ స్కూల్ విద్యార్థులు పలుమార్లు అన్నం ఫౌండేషన్ కు విరాళాలు అందించడం ఎప్పటికీ మరువలేనన్నారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల పట్ల వారి దృష్టి మళ్లించడంలో, ఆ దిశగా విద్యార్థులను చైతన్యం చేయడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా దృక్పథాన్ని విద్యార్థులు భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని, ఆ విధంగా విద్యార్థులను, మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో ఈ పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం అన్నారు. అభినవ్ స్కూల్ యాజమాన్యం పారుపల్లి రమణ, కరస్పాండెంట్ అరుణ కుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో







విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు, విపత్తుల సమయంలో నిరాశ్రయులకు అండగా నిలిచేందుకు విరాళాల సేకరణ, అభాగ్యులను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు ఇలా ప్రతి కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులను కొనసాగిస్తామని తెలిపారు. ఒకవైపు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించడంలోనూ తమ విద్యార్థులు అగ్ర స్థానంలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ కూతురు.కృష్ణమూర్తి విద్యార్థుల ముందు తన మిమిక్రీతో అలరించారు. విరివిగా పెద్ద సంఖ్యలో ఆహార ధాన్యాలు, సరుకులు సహకారం ఇచ్చన స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్దలతో మహా మృత్యుంజయ అమృత పాశుపతం యాగం

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో బుధవారం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా బుధాష్టమి సందర్భంగా చారిత్రాత్మకమైన ఎరకేశ్వరస్వామి దేవాలయంలో మహా మృత్యుంజయ అమృత పాశుపతం యాగాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ముందుగా స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసి యాగాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**పెనుబల్లి, నవంబర్ 12 (జనంసాక్షి)**
జాతీయ స్థాయి కరాటే పోటిల్లోఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పెనుబల్లి రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు ప్రతిభ ప్రతిభ కనపరిచారు, ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ జిల్లా దేవరకొండలో లో నిర్వహించిన కరాటే పోటీలలో కటా విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న పెరుమాళ్ళ సాత్విక్ అండర్- 14 జూనియర్స్ కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించగా, జూనియర్ కటా విభాగంలో పెరుమాళ్ళ రిత్విక్ ద్వితీయ స్థానం సాధించాడు , ఈ విజయం సాధినందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ మరకాల రేవంత్ ను, గెలుపొందిన విద్యార్థులను రమేష్ స్కై స్కూల్ కరెస్పాండెంట్ కురువేటి లలిత భవాని ,ప్రిన్సిపాల్ కురువేటి రమేష్ బాబు , పి.టి సుధీర్ , స్కూల్ యాజమాన్యం పత్యేక అభినందనలు తెలిపారు.

## హుండీ లెక్కింపు సేవలో విశ్వహిందు పరిషత్ సభ్యులు

**పెనుబల్లి, నవంబర్12(జనం సాక్షి)**
పెనుబల్లి మండలానికి, పెనుబల్లి గ్రామానికి చెందిన విశ్వహిందు పరిషత్ సభ్యులు బుదవారం విజయవాడశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు సేవలో పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు వైద్య శిబిరం

**టేకులపల్లి, నవంబర్ 12(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల బద్ధుతండాలో సులానగర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. 58 మంది విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి తగిన చికిత్సను అందించారు. బాలికల్లో రక్తహీనతను గుర్తించడానికి రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో బాధపడుతున్న వారికి తగు సూచనలు,సలహాలు కల్పించారు. ఈ వైద్య పరీక్షలలో అవసరమైన విద్యార్థిని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పోల్చుకుంటే స్త్రీలకే బరువు బాధ్యతలు ఎక్కువగా ముడిపడి ఉన్నందున, దేశం బాగుండాలంటే అది స్త్రీ ఆరోగ్యంతో ముడిపడి ఉందని, అందుకు తప్పనిసరిగా బాలికలందరు ఆరోగ్యం పై అవగాహన పెంచుకొని చక్కటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు.పిల్లలంద రికీ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి,నాగుబండి వెంకటేశ్వర్లు, స్వప్న, స్టాఫ్ నర్స్ భవాని, విజయ,కవిత తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

### బిటిపిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పంపిణీ

**మణుగూరు, నవంబర్ 12 (జనం సాక్షి):**
చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చాదుకోవాలని బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య బిచ్చన్న అన్నారు.బుధవారం తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ..చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ వారు గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది.చదువును ఇష్టంగా చదువుకోవాలని , కష్టంగా అనిపించుకోకూడదన్నారు. చరవాణి కి దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలనీ. మంచి చదువుతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మూర్తి, హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అనఘాష్టమి వ్రతం

**సూర్యాపేట(జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల సాయిబాబా మందిరంలో బుధవారం అనఘాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానార్చకులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తీక బహుళ అష్టమి విష్ణుమూర్తికి చాలా విశేషమైనదని, ఈ మాసంలో అనఘాదేవి సమేత అనఘాస్వామి వారి అనఘాష్టమి వ్రతం చాలా శుభప్రదమన్నారు.ఈ వ్రతం ఆచరిస్తే సకల కార్యాలు సిద్ధిస్తాయని, గురుబలం విశేషంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కర్నాటి రవికుమార్ దంపతులు, పోతుగంటి మల్లికార్జున, మన్నం సదాశివ రెడ్డి,ఆలయ అర్చకులు వలివేటి గంగాధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.